క్లుప్తంగా

వరి కోతలను వాయిదా వేయండి

కోటవురట్ల: అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేయాలని వ్యవసాయాధికారి బి.సరోజిని శుక్రవారం సూచించారు. ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు తుపాను ప్రభావం ఉంటుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇప్పటికే వరి కోతలు చేసినట్టయితే వెంటనే కుప్పలు వేయాలని, ఇంకా కోయకపోతే 6వ తేదీ తరువాత ప్రారంభించాలని సూచించారు.

ముగిసిన గుమ్మడి అమ్మలు ఉత్సవాలు



గుమ్మడి అమ్మలు అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

రాంబిల్లి: కొత్తూరులో గుమ్మడి అమ్మలు పేరంటాలు ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఉత్సవాలు ముగింపు సందర్భంగా అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. కోలాటాలు, చిడతలు వంటి కార్యక్రమాలతో పాటు అన్నసమారాధన నిర్వహించారు.

రుక్మిణీపురంలో వికసిత్ భారత్ యాత్ర



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్, తహసీల్దారు, ఎంపీడీవో

యలమంచిలి: కేంద్రప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న వికసిత్ భారత్‌యాత్ర శుక్రవారం యలమంచిలి మండలం రుక్మిణీపురంలో జరిగింది. ఎంపీపీ బోదెపు గోవింద్, తహ సీల్దారు రాణీ అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తు న్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహ న కల్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు.సర్పంచ్ కరణం సత్తిబాబు, నాయకుల ప్రసాద్, దొడ్డి రామకృష్ణ, లాలం లోవరాజు,అప్పలనాయుడుపాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

మునగపాక: ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని మునగపాక పీహెచ్‌సీ వైద్యాధికారి నంది విమల గిరి కోరారు. మండలంలోని తోటాడ ఆరోగ్య ఉప కేంద్రం ఆవరణలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి అనారోగ్యం సంభవించినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. సర్పంచ్ భర్త కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు అందజేస్తున్న చిలుకు తదితరులు

రాంబిల్లి: ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శానాపతి అప్పారావు తన తండ్రి కన్నయ్యానాయుడు వర్ధంతి సందర్భంగా దిమిలిలో శుక్రవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ, శానాపతి అప్పా రావు, రాజాన సూర్య నాగేశ్వరరావు , కోవెల వెంకటరావు, జనపాల చిట్టిబాబు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆర్థిక సాయం

పాయకరావుపేట: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో వైద్య వృత్తి చేస్తున్న తాటి ప్రకాశ్‌రత్నం పట్టణంలో పలువురు వృద్ధులు, దివ్యాంగులకు ఆర్థికసాయం చేశారు. పట్టణంలోని సూర్యమహాల్ సెంటరు వద్ద గురువారం రాత్రి సుమారు 50 మంది వృద్ధులకు, దివ్యాంగులకు ఆర్థిక సాయం, భోజనం ప్యాకెట్లను అందజేశారు.

పామాయిల్ సాగుపై అవగాహన

మునగపాక: పామాయిల్ తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. తోటాడలో పామాయిల్ సాగు చేపడుతున్న రైతులకు శుక్రవారం పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్,ఉద్యానవన శాఖ అధికారి లావణ్య మాట్లాడుతూ మెరుగైన ఆదాయం ఆర్జించేందుకు పామాయిల్ సాగు దోహదపడుతుందన్నారు.



నా పేరు వేగి కృష్ణవేణి. మునగపాక బీసీ కాలనీలో 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాను. కాలనీ ఏర్పాటు నుంచి ఇంతవరకు డ్రైనేజీలు నిర్మించకపోవడంతో నిత్యం ఇబ్బందులు పడేవారం. గత పాలకుల దృష్టికి తమ సమస్యను పలు మార్లు తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. ఇటీవల మా గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రమణమూర్తిరాజుకు కాలనీ వాసులమంతా సమస్యను చెప్పాం. దీంతో డ్రైనేజీలు నిర్మించేందుకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తయ్యాయి. సమస్య పరిష్కారమైంది. చాలా సంతోషంగా ఉంది.



నా పేరు కాండ్రేగుల గౌతమి.మాది అరబుపాలెం. మా ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉండేది. నీరు వెళ్లే మార్గం లేక ఇబ్బందులు పడేవారం. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లాం. స్పందించిన ఆయన నిధులు మంజూరు చేయించారు. ఇటీవల డ్రైనేజీ నిర్మించారు. ఇంతవరకు పడిన కష్టాలు తీరాయి.చాలా ఆనందంగా ఉంది.

పల్లె గడపలో ప్రగతి వీచికలు

- పుష్కలంగా నిధులు
- పరిష్కారమవుతున్న సమస్యలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడపగడపకు మన ప్రభుత్వం'తో గ్రామాల్లోని అనేక సమస్యలు పరిష్కారమయ్యాయి. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని భావించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల మంజూరు చేయడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బాధ్యతతో ఉత్సాహంగా అభివృద్ధి పనుల్లో భాగస్వాములవుతుండడంతో పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతోంది.

మండలం : మునగపాక

సచివాలయాలు	21
పంచాయతీలు	26
ఒక్కో సచివాలయానికి నిధులు :	రూ.20 లక్షలు
మండల వ్యాప్తంగా మంజూరైన రహదారులు	61
నిర్మాణాలు పూర్తయినవి	14
మండల వ్యాప్తంగా మంజూరైన డ్రైనేజీలు	43
నిధుల కేటాయింపు:	రూ.89 లక్షలు
పూర్తయిన డ్రైన్లు	8
కమ్యూనిటీ హాల్ యాదగిరిపాలెంలో :	1
నిధుల కేటాయింపు:	రూ.5లక్షలు



మునగపాక బీసీ కాలనీలో నిర్మించిన డ్రైనేజీ





యాదగిరిపాలెంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్




అరబుపాలెంలో నిర్మించిన డ్రైనేజీ

మునగపాక : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు గ్రామాలవారీగా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి నిధులు మంజూరు చేశారు. దీంతో రహదారులు, డ్రైనేజీలు అభివృద్ధి చెందుతున్నాయి. మండల వ్యాప్తంగా 21 సచివాలయాల పరిధిలో 61 రహదారుల నిర్మాణానికి రూ.52 లక్షలు మంజూరయ్యాయి. ఇప్పటికి 14 రోడ్ల నిర్మాణం పూర్తిఅయింది. మరికొన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. యాదగిరిపాలెంలో రూ.5లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగింది. 43 డ్రైనేజీల నిర్మాణాలకు గాను రూ.83 లక్షలు మంజూరయ్యాయి. వీటిలో ఎనిమిది డ్రైనేజీల నిర్మాణం పూర్తయింది.



నాగవరంలో నిర్మించిన రోడ్డు



అరబుపాలెంలో నిర్మించిన రహదారి

మౌలిక సదుపాయాల కల్పన



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు అభివృద్ధి చెందుతున్నాయి. తాగునీటి వనరులు కూడా పూర్తిస్థాయిలో కల్పిస్తున్నాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నాం. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకొని పనులు వేగవంతానికి పాటుపడాలి.
–ఎం.మన్మథరావు, ఎంపీడీవో

అభివృద్ధికి బాసటగా...



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామాలు మరింత అభివృద్ధి చెందాయి. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడింది. పంచాయతీలకు వచ్చే నిధులతో పాటు ఈ కార్యక్రమం ద్వారా వచ్చే నిధులు కూడా అభివృద్ధికి బాసటగా నిలుస్తున్నాయి.
–సుందరపు తాతాజీ, సర్పంచ్, వెంకటాపురం

వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర





పాయకరావుపేట, నక్కపల్లిలో గణేష్ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

పాయకరావుపేట: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ రావికవతం మండలం జెడ్ కొత్తపట్నం గ్రామానికి చెందిన గాలి గణేష్ తిరుమలకు పాదయాత్రగా వెళుతున్నారు. అడ్డురోడ్డు నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న గణేష్‌కు పాయకరావుపేట, నక్కపల్లిల్లో స్థానిక నాయకులు స్వాగతం పలికారు. పాయకరావుపేటలో స్వాగతం పలికిన వారిలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పీఏసీఎస్ పర్సన్ఇన్‌చార్జి దేవవరపు రాజేష్ ఖన్నా, పంచాయతీ సభ్యులు జగతా శ్రీనివాస్ తదితరులున్నారు. నక్కపల్లిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ మధువర్మ, అల్లాడ కొండ వీసం రాజు ,నారాయణ మూర్తి రాజు తదితరులు స్వాగతం పలికారు.

సంక్షేమ సారథి జగనే మళ్లీ సీఎం కావాలి



ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం/కోటవురట్ల: సంక్షేమ సారథి, అన్ని వర్గాల వారికి పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఎస్.రాయవరం మండలం పెదఉప్పలం, కోటవురట్ల మండలం కె.వెంకటాపురంలలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన ఫ్లెక్సీలను, పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి తావులేకుండా నేరుగా అర్హుల ఖాతాల్లో నగదు జమచేసి, ప్రతి పేద కుటుంబాన్ని సీఎం జగన్ ఆదుకున్నారన్నారు. అన్ని హామీలను నెరవేర్చి రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నందునే మళ్లీ జగన్ సీఎం కావాలన్నారు. పెద ఉప్పలంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కోశెట్టి వెంకటరమణ, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షుడు మాతా గురునాథరావు, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, ఎంపీటీసీ పోలవరపు పార్వతి, వైఎస్సార్ సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, శ్రీపతిరాజు, అచ్యుతరామరాజు, అద్దేపల్లి నూకునాయుడు, పినపాల గణేష్,మామిడి చంటి, సర్పంచ్‌లు ధూళి శ్రీనుబాబు,కొప్పిశెట్టి సత్యం, శ్రీనివాసరావు,మాజీ జెడ్పీటీసీ కశింకోట నీలేంద్రరావు, ఎస్.రాయవరం పీఏసీఎస్ పర్సన్ఇన్‌చార్జి అల్లాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కె.వెంకటాపురంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామ రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాస రావు, ఎంపీటీసీ కాళ్ల రత్నం, పార్టీ నాయకులు శింగంపల్లి కిషోర్, గొల్లు చిట్టిబాబు, పైల నాని, మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, ఉప సర్పంచ్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



కె.వెంకటాపురంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి



యర్రవరంలో డిస్ ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి



చినదొడ్డిగల్లులో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న శీరం నర్సింహమూర్తి



నాగులాపల్లిలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అచ్చియ్యనాయుడు

యలమంచిలి/పాయకరావుపేట/నక్కపల్లి/మునగపాక/రాంబిల్లి: రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా ఎన్నుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. శుక్రవారం పలు గ్రామాల్లో 'రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను, అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫ్లెక్సీలను ఆవిష్కరించారు.

యలమంచిలి మున్సిపాలిటీ యర్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి సంక్షేమ, అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా,మున్సిపల్ కౌన్సిలర్‌లు పిట్టా సత్తిబాబు, దూది నర్సింహమూర్తి, మున్సిపల్ మేనేజరు ప్రభాకరరావు పాల్గొన్నారు.

- పాయకరావుపేటలోని సచివాలయం- 3 పరిధిలో జెడ్పీటీసీ లంక సూరిబాబు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గపల్లి సాయిబాబా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, వార్డు సభ్యులు తమ్మలపల్లి సతీష్, పెంకే గోవిందు, ముక్కుడుపల్లి దాసు, జగతా శ్రీను, ఈవోఆర్‌డీ సీహెచ్.చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి జె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.
- నక్కపల్లి మండలంలోని చినదొడ్డిగల్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ కార్యక్రమం నిర్వహించారు. వైస్‌ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీలు తోట సత్తిబాబు, బచ్చలరాజు, సర్పంచ్ చంద్రరావు, పార్టీనాయకులు బి.బాబ్జి, సూరాకా సుల గోవిందు, దావీదు, బాబూరావు పాల్గొన్నారు.
- మునగపాక మండలం నాగులాపల్లి సచివాలయం -1లో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ జామి చినమ్మలు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మళ్ల ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు బొడ్డేడ బుజ్జి.దానకృష్ణ, మళ్ల సూరప్పారావు, ముచ్చకర్ల సత్యనారాయణ, పెంటకోట జ్యోతి, సింగరాజు పాల్గొన్నారు.
- రాంబిల్లి మండలం వాడనర్సాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్,ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, సచివాలయ మండల కన్వీనర్ కె.రామకృష్ణ, సర్పంచ్ కె. రామారావు పాల్గొన్నారు.



వాడనర్సాపురంలో పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

ఎయిడ్స్‌పై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి సాయికుమారి

యలమంచిలి : ఎయిడ్స్ మహమ్మారిపై ప్రజలు అప్రమత్తతో ఉండాలని యలమంచిలి సీనియర్ సివిల్, జూనియర్ జడ్జిలు ఎ.సాయికుమారి, పి.స్వాతిభవాని, టి.వీరరాఘవేంద్రరావు అన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో వారు ముఖ్యఅతిథులుగా మాట్లాడారు. నిరంతరం ఈ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. యలమంచిలి బార్ అసోసియేషన్ సభ్యులు ద్వారపురెడ్డి వెంకటరావు, వై.నాగేశ్వరావు, బి.హరిశంకరరావు, పి.వి.రమణ, నిర్మల, వైద్యులు సుభాస్‌పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని చీమలాపల్లి గ్రామంలో శుక్రవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ వసంతకుమార్, హెచ్ఏ సునీత, హెచ్.వి రామలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ గాయత్రీ, ఏఎన్ఎం దేవుడమ్మ, సత్యనారాయణ, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల:స్థానిక సీహెచ్‌సీ వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, వైద్య సిబ్బంది మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు నాగేంద్రప్రసాద్ ,ఐసీటీసీ మెడికల్ ఆఫీసర్ కనకలక్ష్మి, ఎయిడ్స్ కౌన్సెలర్ కృష్ణంరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, భవాని, గణేష్, ఎంపీటీసీ వి.రాంబాబు పాల్గొన్నారు.

పాయకరావుపేట: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శ్రీ ప్రకాష్ విద్యార్థులు, గుంటపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. మంగవరం, పాయకరావుపేట పీహెచ్‌సీల సిబ్బందితో అవగాహన ర్యాలీలు నిర్వహించినట్టు లింక్ వర్కర్స్ స్కీమ్ ప్రతినిధి సీహెచ్ నర్సింగరావు తెలిపారు.

రాంబిల్లి: దిమిలి పీహెచ్‌సీ సిబ్బంది శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీహెచ్ఈవో రాజు, హెల్త్ సూపర్‌వైజర్ ధనరాజ్ , ల్యాబ్ టెక్నీషియన్ అప్పలరాజు పాల్గొన్నారు.

మళ్లీ సీఎంగా జగన్‌నే ఎన్నుకోవాలి



ఖాజీపాలెంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రమణమూర్తి రాజు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని ఖాజీపాలెంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌ను ఎన్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, కోఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు దేశంశెట్టి శంకర్‌రావు, పిన్నమరాజు వాసు, వెంకునాయుడు,లాలం శ్రీను,పీలా నర్సింగరావు పాల్గొన్నారు.

విజయవంతంగా పింఛన్ల పంపిణీ

మునగపాక/నక్కపల్లి: పింఛన్ల పంపిణీని మునగపాక, నక్కపల్లి మండలాల్లో శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. అరబుపాలెంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు బొడ్డేడ బుజ్జి వలంటీర్‌తో కలిసి పింఛన్ అందజేశారు. నక్కపల్లి మండలంలో సుమారు 92శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తయిందని అధికారులు తెలిపారు.



అరబుపాలెంలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్



చినరామభద్రపురంలో ...